సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం | పేజీలు : 8 | 25 మార్చి 2024

## తెలంగాణ రాష్ట్ర , వికారాబాద్ నియోజకవర్గ

# ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

### రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 24)ః
తెలంగాణ రాష్ట్రంతోపాటు వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు ఆదివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ నియోజకవర్గం నా కుటుంబ సభ్యులందరికీ హోలీ శుభాకాంక్షలని తెలిపారు. స్నేహం, సుహృద్భావాల రంగులు మిళితమై సాగే ఈ పండుగ మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపుతుందని ఆశిస్తున్నానని చెప్పారు.

## మల్కాజిగిరి పార్లమెంట్లో ...

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- ఈ పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌కు కానుకగా ఇవ్వాలి
- రాష్ట్ర మంత్రి మల్కాజిగిరి పార్లమెంటల్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు
- మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేస్తా
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా
- మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి
- మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి, పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి సునితా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట్, మేజర్ న్యూస్ (మార్చి 24)ః మల్కాజిగిరి పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని,మేడ్చల్ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని,సీఎం రేవంత్ కు ఈ పార్లమెంటు సీటు ను తిరిగి కానుకగా ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లోక్ సభ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముక్త నాయకుల సమావేశం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో ని మొగుళ్ళ వెంకట్ రెడ్డి కల్యాణ మండపంలో మిగతా 3లో

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 24)ః హోళీ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోట చేర్చే ఈ హోళీ వేడుకను ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. మన సంస్కృతి, సాంప్రదాయాల కనుగుణంగా జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని కలెక్టర్ అభిలషించారు.

## బిజెపిలో చేరిన విష్ణువర్ధన్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 24): పాలమూరు చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి కండువా వేసి ఆహ్వానించారు. బీజేపీ పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణను పార్లమెంట్‌కు పంపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. రాజకీయంగా తన శక్తిని గుర్తించి పార్టీ ఆహ్వానించిందని, అందుకు తగ్గట్లు అందరిని కలుపుకొని పార్టీ విజయంకోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షీ, మంత్రి శ్రీధర్ బాబును కలిసిన చల్ల



ఏఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్సీని కలసి చల్లా నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి23):
ఏఐసిసి కార్యదర్శి దీపదాస్ మున్సీ ,రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును అర్బన్ ఫైన్సాన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేష్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి శనివారం కలసిశాలువాతో సత్కరించి శుభాకాంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ కవితబాల్‌రెడ్డి, కార్పొరేటర్ సిద్దల మౌనిక శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షులు వెంకటేష్ గౌడ్,సులోచనమ్మ, విజయరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఐటి మంత్రి శ్రీధర్ బాబును కలసిన చల్లా నర్సింహ్మారెడ్డి

# ప్రజల కోసమే నా ప్రస్థానం

- వారికి సేవ చేయడమే నా జీవిత లక్ష్యం
- ఐదేళ్లు నిరంతరం జనం కోసమే పనిచేశా
- ఇకముందు వారికి అందుబాటులో ఉంటా
- అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.
- అందుకే కాంగ్రెస్లో చేరేందుకు నిర్ణయించుకున్నా
- మేజర్ న్యూస్‌తో చేవెళ్ల తాజా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ముఖాముఖి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 24) : "నన్ను నమ్మిన ప్రజల కోసం పనిచేశాను. ఇకముందూ అలాగే పనిచేస్తాను. బీఆర్‌ఎస్ అధిస్థానం విధానాలు ఎలా ఉన్నా... గ డిచిన ఐదేళ్లు నేను మాత్రం నన్ను గెలిపించిన జనం మధ్యే ఉన్నా... వారి అవసరాలకు అనుగుణంగా పని చేశా. ఇంకా కొన్ని పనులు పూర్తికాలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అవ్వన్నీ పూర్తి చేసేందుకు ఎంతటి సాహసోపేతమైన నిర్ణయమైనా తీసుకుంటా... ఈ క్రమంలోనే బీఆర్‌ఎస్‌ను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నా... అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లో చేరాను. నేను ఎక్కడ ఉన్నా... ఏ పార్టీలో ఉన్నా... మిగతా 3లో

# నేటినుంచి వేదాంత జ్ఞాన సభలు ప్రారంభం

- జ్ఞాన సభలకు హాజరవునున్న సుమారు పదివేల మంది భక్తులు
- మూడు రోజులపాటు జరిగే వేదంతా జ్ఞాన సభలు

బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 24) : హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, సద్గురు మలయాళ స్వామి భక్త బృందం సంయుక్తంగా రేపటి నుండి మూడు రోజులపాటు బాలాపూర్ ఎస్పిఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త,కన్వీనర్ కాశెట్టి పాండు గుప్త లు వెల్లడించారు. వారు మాట్లాడుతూ... సనాతన వేదాంత జ్ఞాన సభలు జరుగుతున్న యాగశాల,సభావేదిక తదితర ఏర్పాట్లను ఏర్పేడు వ్యాశ్రమ పీఠాధిపతులు శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి,శ్రీ అసంగానందగిరి స్వామిలతో కలిసి నిర్వాహకులు లక్ష్మణ్ గుప్త,పాండు గుప్త,దయాకర్ గుప్త,కె.వెంకటేష్,ప్రకాష్ గుప్త,పురుషోత్తం చారీ తదితరులు కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొదటి సారి ఈ వేదాంత జ్ఞాన సభలు హైద్రాబాద్‌లో జరుగుతున్నాయని అన్నారు. ప్రతిరోజూ వివిధ రాష్ట్రాల నుండి సుమారు పదివేల మంది భక్తులు జ్ఞాన సభలకు వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉచిత భోజన,వసతి ఏర్పాట్లు కల్పించామని



తెలిపారు.సభలో మొదటి రోజు సోమవారం ఉదయం గణపతి పూజ,ప్రణవ పతాకావిష్కర,కలశ స్థాపన,అఖండ జ్యోతి ప్రజ్వలనతో జ్ఞాన సభలు ప్రారంభమౌతాయని వెల్లడించారు. మధ్యాహ్నం శ్రీ శివపార్వతుల కళ్యాణం అనంతరం ప్రముఖుల ఉపన్యాసాలు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు,మఠాధిపతులు,స్వామీజీలు వారి అమూల్యమైన ప్రవచనాలు, సందేశాలు అందిస్తారని వారు అన్నారు. మహా భక్తులు తండోపతండులుగా జ్ఞాన సభను జయప్రదం చేసి జ్ఞానాని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివారం నాడు కందుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంగాపురం కవితారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని సీఎం సూచించారు.

– మేజర్‌న్యూస్, కందుకూరు.

## మల్లురవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 24) : నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లోని చంద్రయన పల్లి తండా కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు శీను నాయక్ తాండకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మల్లు రవి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి మల్లురవి తోడ్పాటు అందిస్తారని బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రాగ్య నాయక్, హర్య నాయక్, శ్రీధర్ నాయక్, గోపాల్ నాయక్, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, రవి నాయక్, పాల్గొన్నారు.

## మణికొండలో కాముని దహనం



మణికొండ, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః హోళీ పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని కామ దహనము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, యూత్ ప్రెసిడెంట్ బి.రవికాంత్‌రెడ్డి, రాజేష్, గంగాధర్, కె.సురేందర్‌రెడ్డి, కె.నరసింహరెడ్డి, సురేష్, అరవింద్, బ్రహ్మనందం, జి.కుమార్, రామక్రిష్ణా, ఎస్.వెంకటేశ్, అర్జున్, ఇంద్ర, ప్రభావతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యం

## టీయూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్‌న్యూస్, (మార్చి 24) : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాల్సిన అవసరం ఉందని టీ.యూ.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ్ రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో గల టీ.యూ.ఎఫ్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ రమావత్ కళ్యాణ్ నాయక్,మున్సిపల్ మహిళా విభాగం అధ్యక్షురాలు మార్గపు అశ్విని, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సీనియర్ ఉద్యమ నాయకులు తూర్పునూరి ప్రవీణ్ కుమార్ గౌడ్ తన అనుచరులతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా బలదేవ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా టీ.యూ.ఎఫ్ పనిచేస్తుందన్నారు.ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, దక్షిణ తెలంగాణ కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర సెక్రెటరీ పల్లె నర్సింహ గౌడ్, సీనియర్ ఉద్యమకారులు ఎలిగపెల్లి కృష్ణ, ఎసూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో హోళీ జరుపుకోవాలి

### కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 24) : జిల్లా ప్రజలంతా ఆనందోత్సాహాలతో హోళీ పర్వదినాన్ని జరుపుకోవాలని, ప్రమాదకరమైన రంగులకు దూరంగా ఉంటూ... సాంప్రదాయమైన పద్ధతిలో పండుగను జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని శశాంక కోరుకున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కౌన్సిలర్లు





తుర్కయంజాలు, మేజర్‌న్యూస్, (మార్చి 24) : కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధినీ చూసి నేతలంతా తమ పార్టీలో చేరుతున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు నోముల కృష్ణా గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ లో చేరగా, మల్ రెడ్డి రంగారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నారని కవిత శేఖర్ గౌడ్,నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, సామ మాధవరెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి,తాటిచెట్టు అశోక్ గౌడ్, గుండా ధనరాజ్, మేతరీ దర్శన్, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే నా ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి...

నాకు రాజకీయ జీవితాన్ని ప్రసాధించిన నా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్యా, వైద్యం కల్పనే లక్ష్యంగా పనిచేస్తా... వారి ఆధరాభిమానాల కోసమే తపిస్తా" అని చేవెళ్ల తాజామాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. మేజర్‌న్యూస్‌తో తన అభిప్రాయాన్ని పంచుకున్న రంజిత్‌రెడ్డి... ఏనాడు స్వార్థపూర్తి వ్యవహారాల కోసం పైరవీలు చేయలేనని, కేవలం నన్ను నమ్మి నాకు అండగా నిలిచిన ప్రజల సంక్షేమం కోసమే పనిచేశానని, చెప్పుకొచ్చారు. ఓ సాధారణ వ్యక్తినైన నన్ను... పార్లమెంట్ వరకు పంపించిన చేవెళ్ల ప్రజలను ఎన్నటికీ మరువలేనని, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఎప్పటికీ కృషి చేస్తానని అన్నారు. అందుకోసం ఎంతటి సాహసమైనా చేస్తాను, ఎవ్వరితోనైనా జతకడతానని చెప్పారు. నాకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన చేవెళ్ల ప్రజలకు గత ఐదేళ్ల పాటు అనునిత్యం అందుబాటులో ఉన్నా... వారి మంచిచెడుల్లో అండగా ఉన్నా... ఆపదలో ఉన్నామని నా వద్దకు వచ్చిన వారికి పార్టీలకు అతీతంగా తగిన సహకారం అందించా అన్నారు. ఢిల్లీలో వాణీ వినిపించేందుకు పంపిన ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ... గల్లీ గల్లీ తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకున్నా... తద్వారా సాధ్యమైనన్ని పూర్తిచేశా. ఇంకా కొన్ని పూర్తి చేయాల్సిన పనులు ఉన్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వాటన్నింటిని కూడా పూర్తి చేయాలి. కాబాట్టి అది అధికారంలో ఉన్న పార్టీతోనే సాధ్యమవుతుందని బలంగా నమ్మిన కారణంగానే... పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చారు. ఐదేళ్ల పాటు నాయకులే కాదు... సాధారణ కార్యకర్తలు, ప్రజానికం సైతం నాకు ఫోన్ చేసినా వారి అవసరాలు తీర్చాను. ఇప్పుడు వారంతా నాతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు. అందుకే... నా బలం, నా బలగం చేవెళ్ల పార్లీమెంట్ నియోజకవర్గం నాయకులు, కార్య కర్తలు, ప్రజానికం అని గట్టిగా నమ్ముతున్నాను. అని రంజిత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

**సాంకేతిక కారణాలే రోడ్డు పనులకు అడ్డంకి**

చేవెళ్ల ప్రజలను వేధిస్తున్న అతి ముఖ్యమైన సమస్యలు రెండు... ఒకటి అప్పాజంక్షన్ నుంచి మన్నెగూడు వరకు 42 కిలోమీటర్ల వరకు నాలుగులైన్ల రోడ్లు విస్తరణ పనులు, రెండు 111 జీవో. ఈ నాలుగు లైన్ల రోడ్డు కోసం రూ.1000 కోట్లు మంజూరు చేయించా. ఇప్పటికే భూ సేకరణ కూడా పూర్యైంది. అయితే ఎన్‌జీటీలో కేసుల వల్ల పనుల్లో కొంత జాప్యం చోటు చేరసుకుంది. ఎంపీగా మళ్లీ నాకు అవకాశం కల్పిస్తే అతి తక్కువ సమయంలోనే ఈ పనులు పూర్తి చేయిస్తా. ఇందుకోసం గతంలో నన్ను నమ్మి నా వెంట నడిచిన కేడర్‌తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలోని కేడర్‌ను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తా. ఇక మిగిలింది జీవో 111 రద్దు. ఈ జీవోను రద్దు చేయించే విషయంలో నా కృషి ఎంతో ఉంది. నా ఒత్తిడి మేరకే గత ప్రభుత్వం ఈ జీఓను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా 84 గ్రామాల దశాబ్ధాల కల నేరవేరింది. జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసుల కారణంగా సమస్య ఇప్పటికీ అలాగే అపరిష్కృతంగా ఉండిపోయింది. అధికారంలో ఉన్న ప్రభుత్వంతోనే ఈ సమస్యకు కూడా ఓ పరిష్కార మార్గం లభిస్తుందనేదే నా అభిప్రాయం.

**ఎందరికో వ్యక్తిగత చేయూత** .. గత ఐదేళ్లలో ఎంపీగా అనేక అభివృద్ధి పనులు చేయించా. షాబాద్‌కు రూ.350 కోట్లతో కైటెక్స్?, సింటెక్స్, వెల్‌స్పన్? వంటి సంస్థలను తీసుకురావడంలో నాకృషి ఎంతో ఉంది. సొంత నిధులతో ఏడు అంబులెన్స్‌లను కొని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గిఫ్ట్‌ఏస్మైల్ పథకం కింద అందజేశాను. 104 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను పంపిణీ చేశా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 5,180 కోట్లు మంజూరు చేయించా. శంకర్‌ప ల్లిలో మేధా రైల్వే కోచ్?ఫ్యాక్టరీ ఏర్పాటు చేయించి? నా కెపాసిటీ, కాలిబర్, ఏంటో చూపించిన. శంషాబాద్, వికారాబాద్ మున్సిపాలిటీలకు రూ.110కోట్ల చొప్పున మంజూరు చేయిం చా. గండిపేట లేక్ బ్యూటీఫికేషన్‌కు రూ.100 కోట్లు విడుదల చేయించాను. వికారాబాద్ ప్రజల దశాబ్ధాల కల అయినటువంటి రైల్వే బ్రిడ్జి కోసం పోరాటం చేసి, దానికి రూ.110 కోట్లు నిధులు విడుదల చేయించిన. చేవెళ్ళలో బస్‌స్టేషన్ ఆధునీకరించేందుకు నిధులు విడుదల చేయించాను. రూ.50 లక్షల సొంత నిధులతో చేవేళ్ల స్టేడియాన్ని అప్‌గ్రేడ్ చేయించాను. చేవెళ్ళకు మరింత చేయూత నిచ్చేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో నేను తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు విశ్వసించి వారికి సేవ చేసే భాగ్యం మరోసారి కల్పిస్తారని బలంగా నమ్ముతున్నానని రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్లో ... కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మొదటిపేజీ తరువాయి...

ఆదివారం జరిగింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొని ముఖ్య కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ... మేడ్చల్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని, రానున్న 50 రోజులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేసి, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని,ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో సముచిత స్థానం కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని చెప్పారు.

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా: పట్నం సునీత:**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నడు...ఈ నియోజకవర్గంలోని కీసర, శామీర్ పేట, మేడ్చల్, మూఢుచింతలపల్లి, ఘట్కేసర్ మండలాలు ఉన్నాయి.ఈ మొత్తం నియోజకవర్గం లో ఓటర్లు 6 లక్షల 59 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి తన కాలేజీల దందా నడవాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా రాకుండా అడ్డుకున్నారని అన్నారు.షామిర్ పేట, కీసర మండలాల్లో ఇతని భూకబ్జాలకు అడ్డు అదుపు లేదని, మూఢుచింతల పల్లి మండలంలో ఉద్యాన వనం హబ్ ను ఏర్పాటు చేస్తానని, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నీటి మూట గానే మిగిలిందని ఎద్దేవా చేశారు..ఈ మండలంలో కూడా ఎమ్మెల్యే మల్లారెడ్డి అనేక భూ కబ్జాలకు



పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, రైతుల భూములను అక్రమంగా లాక్కున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయని, మేడ్చల్ మండలంలో ని కండ్లకోయ గ్రామంలో ఐ టి పార్కు ను ఏర్పాటు చేస్తానని 2019లో మాజి సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు ఇక్కడి ప్రజలకు అది కళ గానే మిగిలిపోయిందని అన్నారు.నియోజకవర్గం లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయలకు స్వంత భవనాలు లేవు, గ్రామాల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి మీ అందరి ఆశీర్వాదం,మద్దతు తో మీ ముందుకు వస్తున్నాను నేను మీ ఇంటి ఆడబిడ్డను నన్ను గేలేపించే బాధ్యత మీరు తీసుకోని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అయినా వెంటనే ఈ ప్రాంతంలో ఆగిపోయిన పనులన్నీ పున ప్రారంభించి, ఈ నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేస్తానని, మీకు ఈ సునీతమ్మ హామీ ఇస్తుందని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ మంత్రి ఎం.ఎల్.సి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, ఎ – బి బ్లాక్ అధ్యక్షులు, మండల, మున్సిపల్ మరియు గ్రామ అధ్యక్షులు, కార్పొరేటర్, కౌన్సిలర్లు, నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగ పూట విషాదం....

- బాలుడి ప్రాణం తీసిన ఈత సరదా
- ఇలా ఎన్నో సార్లు ఈత సరదా ఘటనలు
- అధికారులు చెరువుల కట్టల చుట్టూరా భారీ పెన్సింగ్ ఏర్పాటు చేయాలి
- చెరువులో ఈతను నిషేదించాలి



గాలింపు చేపడుతున్న గజ ఈతగాళ్లు

కీసర,మేజర్ న్యూస్(మార్చి,24):పండగపూట కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. బండ్లగూడ లోని అహ్మద్ గూడ చెరువులో సరదాగా ఈతకు వెళ్ళిన విద్యార్థి నీట మునిగి మృతి చెందాడు. ఈ సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో లో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ ప్రాంతంలో మంద ఎల్లయ్య, భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నాడు. యాదాద్రి జిల్లా, వీరారెడ్డిపల్లి గ్రామం నుంచి ఉపాధి కోసం వలస వచ్చి స్థానికంగా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. చిన్న కుమారుడు నరేష్(12) రాంపల్లి, ఇస్మాయిల్ గూడలోని శాంతినికేతన్ పాఠశాలలో 8వ, తరగతి చదువుతున్నాడు.సరదాగా ఈతకు వెళ్లామని ముగ్గురు విద్యార్థులు కలిసి అహ్మద్ గూడ లోని కొత్త చెరువు వద్దకు వెళ్లారు. నరేష్ కు ఈత రాకపోవడంతో చెరువులోకి దిగగానే ప్రమాదవ శాత్తు మునిగిపోయాడు. ఎంత సేపటికి బయటకు రాకపోవడంతో మిగిలిన విద్యార్థులు భయపడి పారిపోయారు. విషయాన్ని స్థానికులు పోలీసులకు చెప్పగా... వెంటనే స్పందించిన పోలీసులు నరేష్



చెరువులో మునిగిపోయిన బాలుడి చిత్రం (ఫైల్ ఫొటో)

కోసం గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం కావడంతో మృతదేహం కనిపించకపోవడంతో డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందితో ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నా రు. కాగా.. ఇలా ఎన్నో సార్లు ఈత సరదా ఘటనలు మండలంలో చోటు చేసుకున్నా యి,ఇలాంటి సంఘటనలు అరికట్టేందుకు అధికారులు చెరువుల కట్టల చుట్టూరా భారీ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని అలాగే చెరువులో ఈత ను నిషేదించాలని స్థానిక ప్రజానీకం కోరుచున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్ఎంపీల ఇష్టారాజ్యం

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపి డాక్టర్లు
- దొరికినంత దోచుకుంటున్న వైనం
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 23): ఆర్ఎంపీ డాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయి.ధారూర్ మండలానికి చెందిన ఓ మహిళ గత కొన్ని రోజుల క్రితం ఆర్ఎంపి డాక్టర్ చేతిలో వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోయింది.మొన్న పరిగి లో ఆర్.ఎం.పి డాక్టర్ చేతిలో శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందాడు. తాండూరు పట్టణంలో ఓ మహిళను ఆర్ఎంపీ డాక్టర్ కామ వాంఛకు పాల్పడ్డాడు.సోషల్ మీడియాలో వీడియో చక్కర్లు కొట్టడంతో శిక్షకు గురయ్యాడు.ఇలా ఆర్ఎంపీ లు డాక్టర్లుగా జిల్లా,మండల కేంద్రాల తో పాటు వివిధ గ్రామాలలో వెలిశారు.ధారూర్ మండల కేంద్రంలో సుమారు 20 కి పైగా ఆర్ఎంపీ దవాఖానలు వెలిశాయి. ఇవే కాకుండా మండల పరిధిలోని గ్రామాలలో కూడా ఆర్ఎంపీలు దవాఖానాలు ఏర్పాటు చేసి తెలిసి తెలియని వైద్యం చేస్తున్నారు. దాంతో పేద ప్రజలు వైద్యం వికటించి ఆర్ఎంపి డాక్టర్ల చేతిలో బలవుతున్నారు.వారు ప్రథమ చికిత్స మాత్రమే చెయ్యాల్సి వుండగా. ఎంబిబిఎస్ డాక్టర్ల ను మించి వైద్యం చేస్తున్నారు.ఇంజక్షన్లు ఇవ్వడమే కాకుండా ఏకంగా, బెడ్స్ ఏర్పాటుచేసి గ్లూకోస్ లు ఎక్కిస్తున్నారు. టెస్టులు కూడా వారికి అనుసంధానంగా ఉన్న ల్యాబ్ పంపి వారి నుండి కమిషన్ రూపంలో అధిక ధనాన్ని పొందుతున్నారు.పేద ప్రజల నుండి అధిక సొమ్మును కాజేస్తున్నారు.జలుబు తో వెళ్లిన వారికి సైతం 600 రూపాయల నుండి 1200 వరకు డబ్బులను వసూలు చేసి పేద ప్రజల జేబుకు చిల్లు వేస్తున్నారు.ప్రభుత్వ పిహెచ్ సి సెంటర్ మండల కేంద్రంలో దూరంగా ఉండడంతో ప్రజలు ఆర్ఎంపీ డాక్టర్ల ను ఆశ్రయించి వారి చేతిలో బలవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్ఎంపి డాక్టర్ ల ఆగడాలను ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు.








## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

### కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం అల్మాస్‌గూడ రోడ్డు పనులు

బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 24) : బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడలోని మధురా నగర్, న్యూ మధురా నగర్, రామిడి హిల్స్ కాలనీల లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీ వాసులకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సహకారంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు సుమారు కోటి పై చిలుకు వ్యయంతో నిర్మాణం జరుగుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ల పనులకు కోటి పైచిలుకు అయ్యాయని తెలిపారు. విఎంసి మేయర్ సహకారంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో అందించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, వినోద్ నాయక్, రాంచందర్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మ చీకట్లో విద్యానగర్ వీధులు

### మొరాయించిన విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయించాలి

### కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీకాంత్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని విద్యానగర్ వీధులు చిమ్మ చీకట్లో ఉంటున్నాయని, కాలనీరోడ్లల్లోని విద్యుత్ దీపాలు వెలుగకపోవడంతో ప్రజలు ప్రమాదాల భారీన పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ... విద్యానగర్ నుంచి బైరాగిగూడ వరకు విద్యుత్ దీపాలు వెలుగక నెలలు గడుస్తున్నాయన్నారు. కార్పోరేషన్ పరిధిలోని రోడ్లపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో కాలనీలు అంధకారంలోకి పోతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా రాత్రుళ్లు మహిళలు సైతం ఒంటరిగా వెళ్లాలంటే ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారన్నారు. ప్రధాన కూడలిలో విద్యుత్ దీపాలు వెలగకపోతే వెంటనే మరమ్మతులు చేయించాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిద్రమత్తు వీడి విద్యుత్ దీపాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## రజకుల అభివృద్ధికి చొరవ చూపుతా

### రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ రజక సంఘ సభ్యులు రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు వారు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రజకుల బలోపేతానికి తన వంతు చొరవ చూపుతానన్నారు. నియోజకవర్గంలో రజకులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వాటిని తమకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉప కార్యదర్శులు పరుపుగాళ్ల రాజు, బండ్లగూడ జాగీర్ రజక సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ అశోక్, నెలగిరి రాజ్‌కుమార్, వై.యాదయ్య, వెంకటేష్, విజయ్‌కుమార్, ఎం.శ్రీనివాస్, నెలగిరి భరత్, సంతపురం బన్ని తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల గొంతుక జ్ఞానేశ్వర్

### చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సభలో సబితారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ (మార్చి 24) : కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాడు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక ప్రక్రియలో భాగంగా ఆమె అధ్యక్షతన మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రాజేంద్రనగర్, చేవెళ్ల, శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కాలే యాదయ్య ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, నెగ్గె మల్లేశం దయానంద్ గుప్తా, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సమావేశం ఏర్పాటు చేసిన ఎంఎంసి కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పరకాల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ ఎస్ వై ఆర్ గార్డెన్ లో చేవెళ్ల పార్లమెంటరీ సన్నాహక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేశారని అన్నారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన వ్యక్తి చట్టసభల్లో బీసీలకు కూడా అవకాశం దక్కాలని పోరాడిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ అని కొనియాడారు. కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చే ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది తెలంగాణ రాష్ట్రానికి కరువు వచ్చిందని ఎద్దేవా చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిని, రంజిత్ రెడ్డిని కెసిఆర్ తీసుకొస్తే ఇక్కడి ప్రజలు ఓటు వేసి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డి పార్టీ మారడం దుర్మార్గమని అన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తల శక్తిని తక్కువ అంచనా వేస్తున్నారని శక్తిని చాటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... రెండు నెలలలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయని కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యకర్తలు రెండు నెలలు కష్టపడి పనిచేసి పార్లమెంట్ ఎన్నికలలో విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ... ప్రజలకు గౌరవిస్తున్నామని అన్నారు. మళ్ళీ భారత రాష్ట్ర సమితి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి మహేందర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పార్టీ మారడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ జిల్లెలగూడ సామ యాది రెడ్డి గార్డెన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్,వైస్ చైర్మన్లు,ఎంపీటీసీలు,మునిసిపల్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు,మాజీ మార్కెట్ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, గ్రామ, మండల, మునిసిపల్, కార్పొరేషన్, డివిజన్ల అధ్యక్షులు, కార్యావర్గాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు,మాజీ రైతు బంధు సమితి నేతలు, ఉద్యమ కారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేసారు.

## ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

### సివిల్ ఇంజనీర్ సూర్యప్రకాష్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః ప్రజలకు సుపరిపాలన, సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని సివిల్ ఇంజనీర్ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీలో దిగుతున్న ఆయన ఆదివారం చేవెళ్లలో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవినీతిరహిత పాలన అందించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు సుపరిపాలన, సత్వార న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో చేవెళ్ల ఎంపీగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నుంచి పోటీ చేశానని, ప్రధాన పార్టీలకు ధీటుగా ఓట్లు వచ్చాయని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. రైతుబిడ్డగా రైతులతో పాటు సామాన్య ప్రజల సమస్యలు తెలుసునన్నారు. 14అంశాలతో తన ఎన్నికల మేనిఫెస్టోను తయారు చేసినట్లు తెలిపారు. దేశంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే అవినీతిరహిత పాలనతో పాటు రాజకీయ, సామాజిక, విద్య, వ్యవసాయ, ఆరోగ్య సంస్కరణలు అవసరమన్నారు. అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యక్తి స్వయం ఉపాధి సాధికారత సాధించే దిశగా అవసరమైన వనరులను ప్రభుత్వం సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆధరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ సురేష్, శ్రీనివాస్, అదిత్యరాజ్ తదితరులు ఉన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా పీసరి గోపాల్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామానికి చెందిన పీసరి గోపాల్‌రెడ్డిని నియమించారు. ఆదివారం కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జక్క రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పీసరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..బీజేపీ సిద్ధాంతలు, నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీ సభ్యులతో కలిసి పని చేస్తానని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడుతానని, బీజేపీని, సంస్థాగతంగా పటిష్టపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ పెద్దలు నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ, రైతుల కోసం పని చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతుల పాలసీలను రైతుల వద్దకు తీసుకెళ్లి వారికి ప్రయోజనం చేకూర్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతును రాజును చేయడం కోసం తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోర నరసింహారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉమాశంకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి




అవగాహన కల్పిస్తున్న వైద్యులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల డీన్ డా.పీ.వీ సత్యనారాయణ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం చేవెళ్లలోని డా. పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాలలో విద్యార్థులు క్షయవ్యాధిపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్షయ వ్యాధి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. క్షయ వ్యాధి నివారణ చర్యలకు తోడ్పాటునందించాలన్నారు. వ్యాధి నియంత్రించడంలో ఎదురవుతున్న సవాళ్లను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యులు రాజేశ్వర్‌రావు, ప్రియాంక, రాహుల్‌రెడ్డి, గౌతమ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రతిభకు పదును పెట్టేందుకు క్రీడలు దోహదం చేస్తాయి



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 24) : క్రీడలు క్రీడాకారుల ప్రతిభకు పదునుపెట్టేందుకు ఎంతో దోహదం చేస్తాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో ప్రీమియర్ లీగ్ (ఎన్ పి ఎల్) టోర్నమెంట్ను బి ఎం సి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు అందరికీ అవసరం అని ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభ వెలుగులోకి రావడమే కాక యువకులను ప్రోత్సహించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఫోటో కాల్ కార్యదర్శి బంగారు బాబు, యెల్చాల పురుషోత్తం రెడ్డి, సుభాన్ యాదవ్, సుభాన్ రెడ్డి, విజయ్, హరి, అనిల్, రజిని, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్‌తో రాగిడి మాటామంతి

### మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాంతివనం పార్కు, నందనవనం పార్కులలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలని, వ్యాయామం మానవుడి సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో బిజీ అయిపోయిన మనిషికి వ్యాయామం ఎంతో దోహద పడుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. కాలి నడకతో మనిషి దేహం దృఢంగా తయారవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ బీఆర్ఎస్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వాకర్స్ తో రాగిడి మాట్లాడుతూ, వారిని ఉత్సాహపరుస్తూ తాను గెలిస్తే మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్టంలోని అన్ని మున్సిపపాలిటీలలో అర్బన్ లంగ్ స్పేస్,పార్కులను అద్భుతంగా అభివృద్ధి చేశారని కేసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ కు ఓటు వేయాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళాఅధ్యక్షురాలు నిర్మల, వాకార్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాయల్ ఎంటర్ప్రైజెస్ షోరూమ్‌ను సందర్శించిన చైర్ పర్సన్



వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 24)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు, మున్సిపల్ చైర్ పర్సన్ సొంత వార్డు, న్యూ గంజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఎంటర్ప్రైజెస్ షోరూమ్‌ను వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్‌తో పాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నాయకులు హాజీ పాషా, వి.రాఘవేందర్, షోరూం నిర్వాహకులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 24): ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం కొడంగల్ పట్టణంలో ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ భరత్‌కుమార్ రెడ్డి



ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 24): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కొడంగల్ ఎస్ఐ భరత్‌కుమార్ రెడ్డి సూచించారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అవుతుందని, వేగ నియంత్రణ కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్లొద్దన్నారు. వాహనాల వెంబడి ఆర్‌సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ ఉంచుకోవాలన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ఉపయోగించాలని, అవి మన ప్రాణాలను కాపాడుతాయన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని, నిర్ణీత వేగంతోనే వాహనాలను నడపాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు.

## సేవా దృక్పథంతో వైద్యం అందించాలి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి



ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి.

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః సేవా దృక్పథంతో ప్రజలకు ఆసుపత్రులు వైద్యం అందించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీ లో ఆదివారం నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నీలిమ హాస్పిటల్ నిర్వాహకులను అభినందించారు. సేవా దృక్పథంతో ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలను అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఉచిత వైద్యం పేరుతో స్థానికులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధీరజ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



## చేవెళ్ల ఎంపి స్వతంత్ర్య అభ్యర్థిగా సూర్యప్రకాష్ రెడ్డి పోటీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న స్వత్ర్య అభ్యర్థి సూర్యప్రకాష్ రెడ్డి

వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 24)ః చేవెళ్ల పార్లమెంట్ స్వతంత్ర్య అభ్యర్థిగా తను పోటీ చేస్తున్నట్లు ఈసరి సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టనంలోని బసంత్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం ముందుకు సాగుతానని తెలిపారు. చేవెళ్లపార్లమెంట్ పరిధిలోని ఉన్న పలు గ్రామాలను స్వయంగా తను వెళ్లి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రజల నడుమ ఉండి వారి గ్రామాల అభివృద్ధికి పూర్తిగా అద్యాయనం చేయడం జరుగుతుందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో న్యాయవ్యవస్థ మారాలని తప్పు చేసిన వారికి వెంటనే శిక్షణ పడేలా కొత్త చట్టాలు అమలులోకి తేవాలన్నారు. సత్వర న్యాయం జరగకపోవడంతో అమాయక ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తా..

- దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి
- అనఘాపురి కాలనీలో పర్యటించిన మేడ్చల్ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నట్లుగా బోడుప్పల్ 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు. బోడుప్పల్ నగర పరిధిలోని అనఘాపురి కాలనీ రోడ్ నెంబర్ 5లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు ఇటీవల ప్రారంభించారు. కాగా, అనఘాపురి కాలనీలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను ఆదివారం మేడ్చల్ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అనఘాపురి కాలనీ అధ్యక్షుడు వెల్లెంకి జైపాల్ రెడ్డి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కొత్త కిషోర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో సమస్యలను తక్షణమే పరిష్కరించడంతోపాటుగా పార్లమెంట్ ఎన్నికల అనంతరం అభివృద్ధి పనులను కూడా చేపడతామని వెల్లడించారు. అనంతరం కాలనీ ప్రతినిధులు కొత్త కిషోర్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనఘాపురి కాలనీ అధ్యక్షుడు వెల్లెంకి జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఆకుల సదాశివ, సమన్వయకర్త మెంతెన అబ్బసాయిలు, మైస రవిచంద్ర, బాకి బాలరాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప అధ్యక్షతన బీజేపీ విస్తృత స్థాయి సమావేశం



మణికొండ, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః మణికొండ మున్సిపల్‌లోని బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప అధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ జిల్లా ఇంచార్జి టి.అంజన్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్న తరుణంలో బిజెపి పార్టీని బలోపేతం చేసి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల గురించి చెప్పి పార్టీని గెలపించి మోదిని మళ్లీ ప్రధానమంత్రిని చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో సమావేశానికి ఇంచార్జిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా నాయకులు జోగి రవి, ఎస్‌సి మోర్చా రాష్ట్ర నాయకులు పి.సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన, శ్వేతా, కో అప్షన్ మెంబర్ సిద్దప్ప, లక్ష్మి, జిల్లా నాయకులు ఎమ్.రాఘవరెడ్డి, సిహెచ్.ఇందిరా, శంకర్‌సింగ్, వేణు, నర్సింగ్‌రావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్య, నాయకులు రవికాంత్‌రెడ్డి, అనిత, వినోద్, శంకర్, సురేందర్‌రెడ్డి రాజేష్, శివ, శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

### బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి



క్రీకెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న రేవంత్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 24) : క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని అగర్‌మియాగూడ గ్రామంలో (ఏపీఎల్ )క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం రేవంత్‌రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని క్రికెట్ ఆటను తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో లిక్కి జంగారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, సీహెచ్.రవి, సంతోష్ రెడ్డి, ప్రవీన్ యాదవ్, అజయ్ యాదవ్, విష్ణు, తరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లాలమ్మ గార్డెన్స్ ముందు చలివేంద్రం ప్రారంభం




మణికొండ, మేజర్‌న్యూస్ (మార్చి 24) ః మణికొండ మున్సిపల్‌లోని లాలమ్మ గార్డెన్స్ దిలీప్ సూపర్ మార్కెట్ ముందు ప్రజలకు దాహం తీర్చేందుకు మణికొండ ప్రైమరీ స్కూల్‌లో రిటైర్ అయినటువంటి మల్లయ్య సార్ ఆదివారం చలివేంద్రం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య సార్‌ని ఎందరో ఆదర్శంగా తీసుకొవాలని మానవసేవే మాధవసేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి. బీరప్ప, డి.రాజేష్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కని విద్యతోపాటు సాంస్కృతిక విలువలు

- అదే శ్రీ హర్ష టెక్నో స్కూల్ విధానం
- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (మార్చ్ 24) : విద్యార్థులకు చక్కని విద్యతోపాటు సంస్కృతిక విలువలను తెలియజేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో శ్రీ హర్ష టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారంనాడు ఘనంగా జరిగాయి. స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కర్రెస్పాండెంట్ ఉస్కెమూరి బాలకృష్ణ, డైరెక్టర్ ఉస్కెమూరి శిరీష, ప్రిన్సిపల్ వి.స్వప్న, అకాడమిక్ డీన్ ఏ.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులు ప్రదర్శన చేసిన ఆటపాటలతో ప్రతి ఒక్కరిని అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శ్రీ హర్ష టెక్నో స్కూల్ వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక విలువలను తెలియజేసిన చైర్మన్ నిరంజన్, స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పేద మధ్యతరగతి వాళ్లు ఎక్కువ జీవిస్తున్న సందర్భంలో తక్కువ ఫీజు తీసుకుంటూ మంచి విద్యతోపాటు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతున్న శ్రీ హర్ష టెక్నో స్కూల్ ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల కంటే పాఠశాల చైర్మన్ నిరంజన్ కళ్ళలో ఎంతో సంతోషం కనబడిందన్నారు. శ్రీరామ చరిత్ర నిర్వహించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమానికి ఉపాధ్యాయుల కష్టం ఎంతో ఉందన్నారు. అలాగే క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ, క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని, అమ్మ ఒడి నుండి గుడి లాంటి బడి ద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. శ్రీరామ కాలనీ అంటే ఓ మినీ ఇండియా అని గుర్తు చేశారు. ఇక్కడ నివసిస్తున్న ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా ఉండటం దానికి నిదర్శనంగా ఈరోజు శ్రీ హర్ష టెక్నో స్కూల్ యాజమాన్యం నిర్వహించిన వార్షికోత్సవంలో కనిపించిందన్నారు. ప్రతి ఒక్కరి సంప్రదాయాలను గౌరవిస్తూ, సాంస్కృతి సంప్రదాయాలను పాటించే విధంగా, పెద్దలను గౌరవించే విధంగా, ఉపాధ్యాయులు, విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా స్కూల్ చైర్మన్ నిరంజన్ తను చదువుకోలేదు, తనలాగా ఎవరు ఉండకూడదని అనే సంకల్పంతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు సేవాభావంతో అతి తక్కువ ఫీజుతో విద్యను అందించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్దన్, దామోదర్ సచిన్ సోనీ, సూర్ రెడ్డి సత్తిరెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం




జల్‌పల్లి, మేజర్ న్యూస్ (మార్చి 24) : తన ముగ్గురు పిల్లలతో సహా ఓ తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన రంజన్ కుమార్, అతని భార్య రుక్మిణి దేవి (32) దంపతులు, బీహార్ రాష్ట్రానికి చెందిన వీరిద్దరు జీవనోపాధి కోసం తమ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి హైదరాబాద్‌కు వచ్చి జల్‌పల్లి పరిధిలోని శ్రీ రామ కాలనీలో నివాసముంటున్నారు. కాగా... ఈనెల 14న భార్యా భర్తల మధ్య చిన్న గొడవ చోటుచేసుకుంది. అనంతరం బయటికి వెళ్లి వచ్చిన రంజన్ కుమార్ తిరిగి 11:30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికి వచ్చిన రంజన్‌కు ఇద్దరు కూతుళ్లు, కుమార్తెలు రుచి కుమారి (13), మేఘ కుమారి (10) కుమారుడు అనూష్ కుమార్ (8) తో సహా భార్య రుక్మిణి దేవి ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల వద్ద వెతికిన ఫలితం లేదు. అయితే 30 సంవత్సరాల క్రిష్ణ చౌదరి అనే వ్యక్తి అతని భార్యను తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ... రంజన్ కుమార్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీనగర్‌లో ఘనంగా రథోత్సవం

### ముగిసిన కళ్యాణ మహోత్సవం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మార్చి 24) : తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్ ఫ్యాబ్ సీటిలో కొలువైన శ్రీ అదిలక్ష్మీ అలివేలు మంగా సమేత శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం నిర్వహించారు. అంతకు ముందు రథం ముందు వేద పండితులు హోమం నిర్వహించారు. స్వరాలాంకర భూషితుడైన స్వామి వారు ఉదయ దేవేరులతో రథం ముందు మంగళ వాయిద్యములు మ్రోగుతుండగా భాగవతోత్తములు వేద, దివ్య ప్రబంధములు వల్లిస్తూ ఉండగా, భక్తులు భక్తి పారవశ్యంతో భజనలు, కీర్తనలు, నాట్యములు చేయుచుండగా దివ్యశోభితమయిన రథంపై దేవాద్రి (దేవునిగుట్ట) మహాగిరిప్రదక్షణ చేస్తూభక్తులను అనుగ్రహిస్తారు. ఆదివారం సామూహిక కుంకుమార్చన శ్రీ విష్ణు సహస్ర నామా స్తోత్ర పారాయణం, సాయంత్రి శ్రీస్వామి వారు (ఉత్సవ మూర్తులు) మంఖాల్ గ్రామ దేవాలయమునకు ఊరేగింపుగా తీసుకోని వెళ్ళారు. రథో త్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని మొక్కులు తీర్చుకున్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతి కార్యక్రమాలు భజనలు చేస్తూ భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, నాయకలు తూళ్ల విజయేందర్‌గౌడ్, వినేయేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్, చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు బాకీ విలాస్ బోద యాదగిరిరెడ్డి, పద్మశివయ్యగౌడ్, తుక్కుగుడ మున్సిపాలిటీతోపాటు వివిధ గ్రామల భక్తులు నాయకులు పాల్గొన్నారు.



## శరీరంపై వేడి నూనెపడి... బాలుడి మృత్యువాత

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 24) జాతరలో తినుబండారాలు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఓ వ్యక్తి తన చిన్నారి బాలుడి ప్రాణాలను పోగొట్టుకున్న విషాధ సంఘటన ప్రతి ఒక్కరి హృదయాలను కలిచి వేసింది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే ఆమనగల్లు వెంకటగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెల్దండ మండలం బండోని పలి గ్రామానికి చెందిన ఆకుల అర్జున్ శారద దంపతులు జాతరలో తినుబండారాల దుకాణం ఏర్పాటు చేసుకొని తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం అర్జున్ కుమారుడు ఆకుల జయదేవ్ మూడు సంవత్సరాల వయసు గల బాబు ప్రమాదవశాత్తు తినుబండారాలు తయారు చేసే.. కాగుతున్న నూనె ప్రమాదవశాత్తు బాలుడు జయదేవ్ శరీరంపై పడింది. దీంతో బాలుడి శరీరం తీవ్రంగా కాలిపోయింది. వెంటనే అంబులెన్స్ వాహనంలో బాలుడి తల్లిదండ్రులు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ జయదేవ్ చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారని ఎస్సై తెలిపారు. ఈ విషయమై బాలుడి దగ్గరి బంధువు గోరటి భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బలరాం నాయక్ తెలిపారు.

# మూత బడ్డ వైన్స్‌లు, బారులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,24):హెూలీ పండుగ సందర్భంగా మద్యం దుకాణాలు మూతపడ్డాయి. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 26వ, తేదీ మంగళవారం ఉదయం 6 గంటల వరకు వైన్ షాప్‌లు బంద్ కానున్నాయి. వైన్ షాపులతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు కూడా బంద్ పెట్టాలని పోలీసులు ఆదేశించారు. సైబరాబాద్‌తో పాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మద్యం అమ్మకాలు జరగకుండా వైన్స్‌లను మూసి ఉంచాలని సూచించారు. అయితే,స్టార్ హెూటల్స్, రిజిస్టర్ క్లబ్ లు మాత్రం ఈ ఆదేశాల నుంచి పోలీసులు మినహాయించారు. ఈ మేరకు సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిష నర్‌లు ఆదేశాలు జారీ చేశారు. హెూలీ పండుగ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**ఇతరులకు ఇబ్బందీ కలిగిస్తే రంగు పడుద్ధి..**

హెూలీ ఆనందంగా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని ప్రజలకు పోలీసులు సూచించారు. రోడ్లపై ఇష్టారీతిన వేడుకలు జరుపుకుంటూ వచ్చి పోయే వారికి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. రోడ్లపై వెళ్లే వారిపై, వాహనదారులపై రంగులు చల్లితే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా వాహనాలతో రోడ్ల పైకి వచ్చి గుంపులు గుంపులుగా ప్రయాణించవద్దని సూచన చేశారు.

## బెల్కటూర్ ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించండి

● ఎమ్మెల్యేను కోరిన గ్రామస్తులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 24): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ని ఆదివారం మండల పరిధిలోని బెల్కటూరు గ్రామనీ అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీవాసులు సమస్యల గురించి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని వారి స్వగృహంలో గ్రామ ఎస్సీ కాలనీ వాసుల యొక్క సమస్యలను వివరిస్తూ స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్, శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణం గురించి విన్నపించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నర్సింలు జెట్టపరి వెంకటేష్ మామిడిగళ్ళ జెగ్గప్ప జెట్టపరి సైదప్ప మాల నరసప్ప గున్నమ్మల శామప్ప గ్రామస్తులు తదితరులు ఉన్నారు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సహాయం చేస్తానని చెప్పారు.

## హెూలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి

● హెూలీలో కెమికల్స్,రసాయనాలు వాడరాదు

● కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



కీసర,మేజర్ న్యూస్(మార్చి,24):కీసర సర్కిల్ లోని ప్రజలు యువకులు హెూలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపు కోవాలని కీసర సర్కిల్ సీఐ వెంకటయ్య తెలిపారు. హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరా దని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కీసర సర్కిల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్స్, నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్, రసాయన కలర్స్‌ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్‌లు డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదన్నారు.

## ప్రశాంత వాతావరణంలో హోళీ పండుగ జరుపుకోవాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 24): జిల్లాలో ఎలాంటి అవంచానియమైన సంఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణం లో సంతోషంగా ప్రతి ఒక్కరు హోలీ పండుగను జరుపుకోవాలనిజిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి పేర్కొన్నారు. నేడు జిల్లా ప్రజలందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంజనేయ దేవస్థానం పునఃనిర్మాణానికి శ్రీకారం

★ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 24): తాండూరు మండల పరిధిలోని అంతారంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి గ్రామస్తులు భక్తులు కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆదివారం తాండూరు మండలం అంతారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నర్సింలు, మేస్త్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, గ్రామ పెద్దలు విశ్రాంత ఉపాధ్యాయులు ఎల్లప్ప, ఆలయ సిహెచ్ లాలప్ప కమిటీ సభ్యులు పుల్లప్రభాకర్ రెడ్డి, సల్ల సంపత్, ఆశయం రిపోర్టర్ బాబర్, కురువ శ్రీనివాస్, పసుల రవి మోడీ అంజయ్య, ఉప్పరి నర్సింలు, మేస్త్రి మంగలి యాదప్ప బి. శేఖర్, కేసీ కోటప్ప సుందరి, అంజలి రెడ్డి, బి అజంత హనుమాన్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఎంపీటీసీ శాంతు పలువురు పాల్గొన్నారు.

## రేపు కీసరలో శ్రీ కరు మారియమ్మ అమ్మవారి బోనాలు



కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 24): తమిలుల ఆరాధ్య దైవమైన శ్రీ కరు మారియమ్మ అమ్మవారి బోనాలు మంగళవారంనిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీసభ్యులు పేర్కొన్నారు. గత కొన్నిసంవత్సరాలుగా కీసరలో నివాసంఉన్నటువంటి తమిళ కుటుంబీకులు కీసరగుట్ట ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన శ్రీ కరుమారియమ్మ ఆలయాన్ని నిర్మించి నిత్యం పూజలు నిర్వహి స్తుంటారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారికి మేకలు కోళ్ళు ప్రసాదంగా సమర్పించి బోనాల పండుగను కనుల పండగగా నిర్వహించుకుంటారు. కీసర పంచాయతీ కార్యదర్శి గంగన్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 24):

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన మృతుడు జంగయ్య భూమిని కుమ్మరిపల్లి నరసింహులు ఎజిపిఎ చేసుకున్నారు.ఆ భూమిని తిరిగి వారికి ఇవ్వడంలో ఆలస్యం చేశారు. ఇట్టి విషయంలో చాలాసార్లు గ్రామంలో పంచాయతీ పెట్టినారు. భూమిని తిరిగి మృతుడు జంగయ్య పేరు పై ఏజిపిఎ చేస్తామని చెప్పినా కానీ చేయలేదు. అందువల్ల అతడు మనస్థాపానికి గురై తన భూమి తిరిగి వచ్చేటట్లు లేదని పురుగుల మందు తాగి మృతిచెందనిట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని భార్య మానెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## విద్యార్థి మృతి కేసులో ఉపాధ్యాయుడు సస్పెండ్

● ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు

వికారాబాద్ జిల్లాప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 24):

ద్విచక్ర వాహనం ఇచ్చి విద్యార్థి మృతికి కారణమైన ఉపాధ్యాయుని సస్పెండ్ చేయగా ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు అందజేసినట్లు ఇంచార్జ్ ఎంఈఓ గోపాల్ ఆదివారం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం సమీపంలో ఉపాధ్యాయులకు త్రాగునీరు తీసుకువచ్చేందుకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో 9వ తరగతి విద్యార్థి కార్తిక్ మృతి చెందగా మరో విద్యార్థి వేణు స్వల్పంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై జిల్లా విద్యాధికారి రేణుకాదేవి ఆదేశానుసారం శనివారం ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డిని సస్పెండ్ చేసి ప్రధానోపాధ్యాయుడు మల్లేశంకు షోకాజ్ నోటీసు అందజేసినట్లు ఇంచార్జ్ మండలవిద్యాధికారి గోపాల్ పేర్కొన్నారు. విద్యార్థులతో బడిలో పని చేయించిన, పదో తరగతి సెంటర్లు ఉన్న పాఠశాలలో మధ్యాహ్నం కాకుండా ఉదయం పాఠశాల తరగతులు నిర్వహిస్తే విద్యాశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## గ్రూప్స్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి. వినోద్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 24): జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అర్హత గల (వంద ) ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్స్ లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ, ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆ శాఖ మేడ్చల్ జిల్లా అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 28న ఇ.సి.ఐ.ఎల్‌లోని సాయి సుధీర్ డిగ్రీ కళాశాలలో నేరుగా స్పాట్ అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదనపు సమాచారం కోసం సెల్ నెంబర్:9618266091 కు సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## అంతారం గ్రామంలో దేవుని సువార్త ప్రచారం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 24): తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో వెలిసిన మెథడిస్ట్ చర్చ్ అంతారం మట్టల ఆదివారం..సంఘ కాపరి రెవరెండ్. పి. భాస్కర్ పాస్టర్ చిన్న పిల్లలు, స్త్రీలు, పురుషులు, కమిటీ మెంబర్స్ మరియు సంఘస్థులు అందరూ పాల్గొని పాటలు పాడుతూ దేవుని సువార్త ప్రకటిస్తూ మట్టలు పట్టుకుని ఊరేగింపులో పాల్గొని ప్రజలకు దేవుని సువార్తను తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కొత్తూర్ గ్రామస్తులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 24): బొంరాస్‌పేట్ మండలంలోని కొత్తూర్ గ్రామస్థులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనుల గురించి సీఎంకు వివరించారు. కొత్తూర్ గ్రామం నుంచి దేవనూర్ మీదుగా తాండూర్‌కు వెళ్లే బీటీ రోడ్డు మంజూరైందని, నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఆ మార్గంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో సింగిల్ రోడ్డు వద్దని, డబుల్ రోడ్డు మంజూర్ చేయాలని సీఎంకు వినతి పత్రం అందించారు. ఇందుకు స్పందించిన సీఎం సంబంధిత అధిఆరులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కల్యాణ్, రాంరెడ్డి,



సీఎం రేవంత్‌రెడ్డితో కొత్తూర్ గ్రామస్థులు

చందు, బాల్‌రాజ్, సాయిలు, లక్ష్మణ్, మల్లప్ప, చాంద్, నజీర్, మహబూబ్, సలాం, మోహన్, అశోక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార దిశగా బహుజనులు కృషి చేయాలి

## అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః రాజ్యాధికార దిశగా బహుజనులు కృషి చేయాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారంతో జ్ఞానమాల కార్యక్రమం 266 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ఎస్సీ, ఎస్టి , బీసీ, మైనార్టీలు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, అధికార పార్టీలు కుల ప్రాతిపదికన ఎన్నికలలో టిక్కెట్లు ఇవ్వకుండా అగ్రవర్ణాలతో పాటు వ్యాపారస్తులకు మాత్రమే టికెట్లు కేటాయించడమే కాకుండా, పార్టీ కోసం పనిచేసిన నాయకులను,కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ చేసిన తప్పిదాల వల్ల నేడు బిఆర్ఎస్ కనుమరుగైందని,బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పని చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, నేడు ఇతర పార్టీలకు వలస పోతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఇదే విషయాన్ని గమనించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్ ఎన్నికలలో బహుజనులకు పెద్దపీట వేయాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా రాజ్యాంగ సంస్కరణలను చేస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని పేర్కొన్నారు.దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలు,రోజురోజుకు రాజకీయంగా వెనుకబడుతున్నారని, ఆయా పార్టీలలో ఉన్న బహుజన నాయకులు కళ్ళు తెరిచి బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని సూచించారు.

రాజకీయ పార్టీలలో కుల ప్రాతిపదికన,జనాభా ప్రాతిపదికన బహుజనులకు పార్లమెంట్ ఎన్నికలలో సీట్లు కేటాయించే విధంగా కృషి చేయాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, గరుగుల యాకయ్య, అంజయ్య, ఈతకోట గోపాలకృష్ణ, యేసు రాజు బండారి సాయి, బెక్కం జై భీమ్ అజయ్, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొట్టిన టివిఎస్ఎక్సల్ వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో రాంచెంద్రయ్య మృతి

కొందుర్గు, మేజర్‌న్యూస్ (మార్చి 24): రాంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజక వర్గం కొందుర్గు మండల పరిధిలోని ఆదివారం చెక్క లోనిగూడ గ్రామ సమీపం లోని వెనకనుంచి లారీని టివిఎస్ఎక్సల్ ఢీకొనడంతో చెక్కలోని గూడ గ్రామానికి చెందిన రాంచెంద్రయ్య ( 55) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తల్లి లక్ష్మమ్మ పిర్యాదుమెరకు కేసు నమోదు చేసుకుని దర్యప్తూ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంపీపీ



కాంగ్రెస్‌లో చేరుతున్న ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 24): ఫరూఖ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీపీ ఖాజాఇద్రీస్ కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా 100మంది కార్యకర్తలతో ర్యాలీగా వచ్చిన ఎంపీపీ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌తోనే ప్రగతి సాధ్యమనే విషయా న్ని గుర్తించి పార్టీలో చేరుతున్నట్లు ఖాజాఇద్రీస్ ప్రకటించారు. ఆయన పార్టీ మారడంతో బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగిలిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటరాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం మరువలేనిది

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి




రామకృష్ణ థియేటర్‌వద్ద బీజేపీ నాయకుల సందడి

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 24): తెలంగాణ అమరుల త్యాగం మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రామకృష్ణ థియేటర్‌లో రజాకర్ సినిమాను బీజేపీ రాష్ట్ర నాయకులు అందె బాబయ్యతో కలిసి వీక్షించిన శ్రీవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ చరిత్రను గత ప్రభుత్వాలు, పాలకులు వక్రీకరించారన్నారు. తెలంగాణ చరిత్రలో చెరపలేని రక్తపు మరకలు రజాకర్ల దురాగతాలకు నిదర్శనమన్నారు. తొంబై ఏళ్ల సుధీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని, సెప్టెంబర్ 17ను అధికంగా విమోచన దినంగా నిర్వహించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు రజాకర్ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్‌గౌడ్, నందిగామ వెంకటేష్, కమ్మరి భూపాలచారి, వెంకటేష్‌గుప్త, చట్ల వెంకటేష్, మశ్చలం మురళీ, మోటె శ్రీనివాస్, హరిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.



సినిమాను వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

# వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ 2.93 లక్షలు




తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 24)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ చెక్ పోస్ట్ సమీపంలో 2 లక్షల 93 వేల 830 రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్ఐ విటల్ రెడ్డి తెలిపారు. గౌతాపూర్ చెక్ పోస్ట్ సమీపంలో విధులలో భాగంగా పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో సిసిఐ కాలనికి చెందిన ఓ వ్యక్తి తన స్కూటీపై రెండు లక్షల 93 వేల 830 రూపాయలను ఎలాంటి రసీదులు లేకుండా తరలిస్తుండగా వాటిని సీజ్ చేసి జిల్లా కలెక్టర్ ట్రెజరీ కార్యాలయానికి పంపించడం జరిగిందని పేర్కొన్నారు.

## కెపిఆర్‌ఐటి కళాశాలలో కురుక్షేత్ర రెండు రోజుల

# జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫేస్ట్ ముగింపు

- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కొమ్మూరి దివ్య






విజేతలతో అతిథులు, మాట్లాడుతున్న కొమ్మూరి దివ్య

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 24) : క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలతో పాటు జ్ఞాపకశక్తిని పెంపోందిస్తాయని కెపిఆర్‌ఐటి మేనేజ్‌మెంట్ సభ్యురాలు కొమ్మూరి దివ్య అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కురుక్షేత్ర 2024 రెండు రోజుల జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని అతిధి బిడిసిఎ క్యాప్టన్ మహేష్ నాయక్‌తో కలసి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్టం నలుమూలలు నుండి విద్యార్థులు ఈ స్పోర్ట్స్‌లో పాల్గొన్నారని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యత పెంపోందించే విధంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కెపిఆర్‌ఐఎం ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వర్, కెపిఆర్‌ఐటి ప్రిన్సిపాలల్ డాక్టర్ పి.శ్రీనివాస్ రావు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కె.మదన్ మోహన్, పిడి రంజిత్ గౌడ్, లివిజ రాణి తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టులో రూ.2 లక్షల 88వేలు నగదు పట్టివేత




చెక్‌పోస్టులో పట్టుబడిన నగదును చూయిస్తున్న ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 24): కర్నాటక సరిహద్దు కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి చెక్‌పోస్టు దగ్గర ఆదివారం సాయంత్రం పోలీసుల తనిఖీల్లో రూ.2 లక్షల 88వేలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా కొడంగల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో రూ.50వేల కంటే ఎక్కువగా తరలిస్తే అందుకు సంబంధించిన వివరాలు చూపించాల్సి ఉంటుందన్నారు. లేని పక్షంలో తనిఖీల్లో పట్టుబడిన నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి, కస్తూర్‌పల్లి చెక్‌పోస్టుల దగ్గర పటిష్ట నిఘా ఉంచినట్లు తెలిపారు. అక్రమ మద్యం, డబ్బులను తరలించకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.